- రష్యా-ఉక్రెయిన్ వార్‌కు మూడేండ్లు పూర్తి
- మైనింగ్‌కు వ్యతిరేకంగా 'గాలి' నిరసన!
- స్టడీ, వర్క్ వీసాలపై కెనడా కొత్త రూల్స్
- ఇంటర్నెట్ షట్‌డౌన్లలో భారత్ నెం.2
- టాయిలెట్‌లో మొబైల్ వాడకంతో పైల్స్!

....లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



మంగళవారం TUESDAY 25.2.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 241 ‖ వెల (Price) రూ.6.50 | ద్వాదశి

సూర్యోదయం: 6-37, సూర్యాస్తమయం: 6-21. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర ఋతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: ద్వాదశి పగలు 12-48 వరకు. నక్షత్రం: ఉత్తరాషాఢ సాయంత్రం 6-31 వరకు. వర్జ్యం: రాత్రి 10-19 నుంచి రాత్రి 11-50 వరకు. రాహుకాలం: పగలు 3-24 నుంచి సాయంత్రం 4-52 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-58 నుంచి ఉదయం 9-45 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-15 నుంచి రాత్రి 12-04 వరకు. అమృతకాలం: పగలు 12-14 నుంచి పగలు 1-48 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనలో తమ సహచరుల ఆచూకీ తెలియక ఆందోళనలో ఉన్న కార్మికులు

• ఇటు ప్రమాదం



శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్‌లో కార్మికులను కాపాడేందుకు చేపట్టనున్న రెస్క్యూ ఆపరేషన్‌పై చర్చిస్తున్న ఆర్మీ అధికారులు

# 72 గంటలుగా ఎడతెగని ఉత్కంఠ

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లోనే 8 మంది కార్మికులు.. మూడ్రోజులైనా తెలియని జాడ

### అడుగడుగునా అవరోధాలు.. ముందుకు సాగని సహాయ చర్యలు

చుట్టూ చిమ్మచీకటి.. ఆవరించిన నిశ్శబ్దం.. పైనుంచి పడుతున్న మట్టి.. పెరుగుతున్న నీటిమట్టం.. అడుగు వేయలేనంతగా బురద.. ఈ భీతావహస్థితిలో ఎస్ఎల్‌బీసీ సొరంగంలో మట్టి దిబ్బల 8 ప్రాణాలు! వాటికోసం ప్రయత్నిస్తున్న బృందాలు!

72 గంటలైంది! ఆ కార్మికుల జాడ లేదు. ప్రమాద స్థలాన్నీ కనుగొనడం సాధ్యపడటం లేదు. ఫోన్లు రింగ్ అవుతున్నాయంటూ వచ్చిన వార్తలతో బతికుంటారనే ఆశ కలిగినా.. వారినుంచి స్పందన లేకపోవడంతో మళ్లీ నైరాశ్యం అలుముకున్నది. గాలి కూడా ఆడని పరిస్థితుల్లో మృత్యువుతో పోరాడుతున్న వారిని కాపాడేందుకు రెస్క్యూ బృందాలు శ్రమిస్తున్నాయి.

- ఉబికివస్తున్న బురద.. రెస్క్యూకు ఆటంకం
- నేవీ, ఆర్మీ సహా శ్రమిస్తున్న 9 బృందాలు
- ఫోన్లు ఆన్‌లో ఉన్నాయన్న ప్రభుత్వ వర్గాలు
- ప్రమాదస్థలానికి ర్యాట్ మైనర్స్ టీమ్ రాక
- వర్టికల్ డ్రిల్లింగ్ ప్రతిపాదనకు ఇంజినీర్ల స్వస్తి
- ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చోపచర్చలు
- సహచరుల కోసం కార్మికుల ఎదురుచూపులు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో చిక్కుకున్న 8 మందిని రక్షించేందుకు మూడోరోజు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగింది. సోమవారం తాజాగా విశాఖపట్నం నుంచి నేవీ బృందం, ఐఐటీ చెన్నైకి చెందిన నిపుణులు, ఢిల్లీకి చెందిన ర్యాట్ మైనర్స్, గరుడ టీంతో పాటు తొమ్మిది రెస్క్యూ బృందాలు రేయింబవళ్లు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. ముందుగా అనుకున్న విధంగా వర్టికల్ డ్రిల్లింగ్ ప్రతిపాదనకు స్వస్తి పలికారు. దెబ్బతిన్న కన్వేర్‌కు మరమ్మతులు ప్రారంభించారు. సొరంగం నుంచి ఉబికి వస్తున్న నీరు, బురద సహాయక చర్యలకు తీవ్ర ఆటంకంగా మారాయి. ఫలితంగా లోపలికి రెస్క్యూ బృందం › 2వ పేజీలో

## పేరు కోసం పాకులాట మంత్రుల కొట్లాట!

- ఎస్ఎల్‌బీసీ ప్రమాదంలోనూ ప్రచారయావ
- మీడియాతో మాట్లాడేందుకూ పోటాపోటీ
- ఒకరి చర్యలకు మరొకరు అడ్డంకులు › 2
- మధ్యలో మరో అమాత్యుడి అత్యుత్సాహం
- మంత్రుల తీరుపై వెల్లువెత్తుతున్న విమర్శలు

## ప్రాణాలకన్నా ప్రచారమే ముఖ్యమా?



- ప్రభుత్వ వైఫల్యంతోనే ఎస్ఎల్‌బీసీ ప్రమాదం
- కార్మికులను రక్షించడంలో సర్కారు నిర్లక్ష్యం
- ఇప్పటిదాకా ఏం చేశారో ఎందుకు చెప్పరు?
- ముఖ్యమంత్రి తీరు తీవ్ర అభ్యంతరకరం
- ఎస్ఎల్‌బీసీకి మంగళం పాడేందుకే లీకులా?
- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆగ్రహం › 2

• అటు ప్రచారం



## నరేందర్‌రెడ్డి ఓడినా నష్టం లేదు

- ఒక్క ఎమ్మెల్సీ ఓడితే నా ప్రభుత్వానికి ప్రమాదమేం లేదు
- భరోసా వస్తేనే.. రుణమాఫీ అయితేనే ఓటెయ్యండ్రి
- ఇప్పటి ఇంజినీరింగ్ కాలేజీల్లో చదివిన ఇంజినీర్లకంటే మేస్త్రీలకే నైపుణ్యం ఎక్కువ.. అందుకే స్కిల్స్ వర్సిటీ
- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు
- ఎన్నికలకు ముందే చేతులెత్తేశామా? కాంగ్రెస్‌లో చర్చ

హైదరాబాద్/కరీంనగర్/నిజామాబాద్/మంచిర్యాల, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధులు): 'ఒక్క ఎమ్మెల్సీ ఓటమితో నా ప్రభుత్వానికి వచ్చే ఇబ్బందేం లేదు.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి ఓడినా నష్టమేం లేదు' అని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. సోమవారం నిజామాబాద్, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల్లో నిర్వహించిన పట్టభద్రుల సమ్మేళనాలు, సభలో రేవంత్ చేసిన ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ నేతలను విస్మయానికి గురిచేశాయి. ఆయన మాటలు ఎన్నికల ముందే ఓటమిని అంగీకరించినట్టు ఉన్నాయని పార్టీ శ్రేణులు పెదవి విరుస్తున్నారు. 'మహిళలకు › 11వ పేజీలో

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు మోగిన నగారా

5 స్థానాలకు ఈసీ షెడ్యూల్ విడుదల › 11

మార్చి 3న నోటిఫికేషన్.. 20న పోలింగ్



జగిత్యాలలోని సహకార కార్యాలయం వద్ద ఎరువుల కోసం క్యూ లైన్లో ఆధార్ కార్డు, పాసుబుక్కులు పెట్టి నిలబడిన రైతులు

# మళ్లీ యూరియా గోస!


## రాష్ట్రంలో తీవ్రస్థాయికి కొరత.. పాత రోజులనాటి దుర్భర పరిస్థితి


- పోలీసుల టోకెన్లు.. క్యూలైన్లో చెప్పులు
- ఆగ్రహంతో రోడ్డెక్కుతున్న అన్నదాతలు
- నిండుకున్న మార్క్‌ఫెడ్ బఫర్ నిల్వలు
- చేతులెత్తేసిన వ్యవసాయ అధికారులు
- ముందుచూపు లేదు, పర్యవేక్షణ కరువు
- కేంద్రం నుంచి యూరియా వస్తలేదని స్వయంగా వెల్లడించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత తీవ్రమైంది. వారం పది రోజులుగా రాష్ట్రంలో ఎక్కడ చూసినా షాపుల వద్ద పోలీసుల పహారా నడుమ రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. టోకెన్ ఉంటేతప్ప దొరకడం లేదు. క్యూలో చెప్పులు, పాస్ బుక్కులు, ఆధార్‌కార్డులు దర్శనమిస్తున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే మళ్లీ పాతరోజులు వచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో పడ్డ తిప్పలు మళ్లీ ఎదురవుతున్నాయి. రైతులు ఒక్క బస్తా కోసం గంటల తరబడి క్యూలో వేచి ఉండాల్సిన దుర్భర పరిస్థితి వచ్చింది. యూరియా కొరత తీర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వ్యవసాయ శాఖ చేతులెత్తేసింది. ఓ వైపు మార్క్‌ఫెడ్ వద్ద బఫర్ నిల్వలు అడుగంటాయి. మరోవైపు ప్రభుత్వం నిర్లక్ష్యంతో › 3వ పేజీలో

కేసీఆర్ పాలనలో

# ఉపాధికి నిలయంగా తెలంగాణ




### జీఎస్డీపీలో దేని వాటా ఎంతంటే?

2023-24 తెలంగాణ జీఎస్డీపీ రూ. 15.01 లక్షల కోట్లుగా నమోదైంది. ఇందులో సేవారంగం వాటా ఎక్కువగా ఉన్నప్పటికీ, ఉపాధి అవకాశాలను బట్టి చూస్తే, వ్యవసాయం, దాని అనుబంధ రంగాలదే పైచేయిగా ఉన్నట్టు రాష్ట్ర గణాంక నివేదిక-2024 వెల్లడించింది.

అన్నింటా తెలంగాణ భేష్

| | |
|---|---|
| 2.8% దేశ జనాభాలో తెలంగాణ వాటా | 5.24% దేశంలో తయారీరంగంలో పనిచేస్తున్న వారిలో తెలంగాణ వాటా |
| 5.16% దేశంలోని మొత్తం పరిశ్రమల్లో తెలంగాణ వాటా | 3.37% పరిశ్రమల జీవీఏ (గ్రాస్ వ్యాల్యూ యాడెడ్)లో తెలంగాణ వాటా |



- బీఆర్ఎస్ హయాంలో భారీగా పరిశ్రమల ఏర్పాటు
- 2023 నాటికే పరిశ్రమల్లో 15 లక్షలకుపైగా జాబ్స్
- టీఎస్ఐపాస్, టీహబ్, వీహబ్, టీవర్క్స్ కారణంగానే
- రాష్ట్ర గణాంక నివేదిక – 2024 (అట్లాస్)లో వెల్లడి
- నాడు తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు వలసలు
- దశాబ్ద ప్రగతితో ఇతర ప్రాంతాల నుంచి రాష్ట్రానికి రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ): పదేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ కొలువుల ఖిల్లాగా మారింది. ఒకప్పుడు వలసలకు చిరునామాగా ఉన్న రాష్ట్రం.. బీఆర్ఎస్ పాలనలో ఉపాధికి నిలయంగా రూపుదిద్దుకొన్నది. హైదరాబాద్‌తోపాటు పరిసర ప్రాంత జిల్లాల్లో ఏర్పాటైన పరిశ్రమల్లో పనిచేయడానికి పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున కార్మికులు ఉపాధికోసం రాష్ట్రానికి తరలివస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన నూతన పారిశ్రామిక విధానం, సులభతర వాణిజ్యం వంటి నిర్ణయాలే దీనికి కారణం. వెరసి రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరిగాయి. పరిశ్రమల్లో 15లక్షల పైచిలుకు ఉద్యోగాలతో తెలంగాణ దేశంలోనే ఏడోస్థానంలో.. చిన్న రాష్ట్రాల క్యాటగిరీలో అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన రాష్ట్ర గణాంక నివేదిక-2024 (తెలంగాణ స్టేట్ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్-అట్లాస్) ఈ మేరకు వివరాలు వెల్లడించింది. రాష్ట్రంలో › 12వ పేజీలో

## మళ్లీ 89వేలు దాటిన పసిడి › 8


## లాసెట్, పీజీ లాసెట్ నోటిఫికేషన్ విడుదల › 9

జూన్ 6న పరీక్ష.. 25న ఫలితాలు

నేటి నుంచి ఎప్‌సెట్ దరఖాస్తులు

## 4.23 లక్షల కోట్లు ఔట్

భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు › 8



ఇప్పటికి రాలిన మట్టిపూలు 434



అరికాంతపు రాజు



మంద చంద్రయ్య

# ఒకేరోజు ముగ్గురు!

## ఆగని అన్నదాతల బలవన్మరణాలు

### సాగునీరు అందక ఎండిన పంటలు.. అప్పులపాలై ఆత్మహత్యలు

ముస్తాబాద్/ఎల్లారెడ్డిపేట/మొగుళ్లపల్లి/తుర్కపల్లి/కల్వెర్, ఫిబ్రవరి 24: రైతు ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉన్నది. నీళ్లు లేక పంటలు ఎండిపోతుంటే చూడలేక.. సాగు చేసిన దిగుబడులు రాక.. చేసిన అప్పులు తీర్చే పరిస్థితి లేక తీవ్ర మనస్తాపంతో ముగ్గురు రైతులు బలవన్మరణానికి పాల్పడగా.. రుణమాఫీ సమస్యతో మరో రైతు గుండెపోటుతో మరణించాడు. ఈ ఘటనలు రాజన్న సిరిసిల్ల, యాదాద్రి భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, సంగారెడ్డి జిల్లాల్లో చోటుచేసుకున్నాయి. బాధిత కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

**సిరిసిల్ల జిల్లాలో సాగు నీరందక..**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోత్గల్‌కు చెందిన జెల్ల దేవయ్య (51)కు గ్రామంలోని ముత్యంపేట గుండ్ల వద్ద ఎకరం సాగు భూమి ఉండగా, మరో ఎనిమిదెకరాలు కౌలుకు తీసుకున్నాడు. నాలుగేండ్ల క్రితం కూతురి పెండ్లి కోసం రూ.4 లక్షలు అప్పు › 3వ పేజీలో

## బడా ఏజెన్సీలకే ఇసుక!

గంపగుత్తగా అప్పగించే యోచనలో సర్కారు

- ఇక సరఫరాపై గుత్తాధిపత్యం వాటిదే!
- ప్రస్తుత లారీలూ ఏజెన్సీల ఆధీనంలోకి
- డోర్ డెలివరీలు సైతం వాటికే అప్పగింత
- ఏజెన్సీల ఎంపికకు ప్రభుత్వం ఏర్పాట్లు
- ఇప్పటికే క్వారీల కాంట్రాక్టులకు టెండర్లు
- చాపకింద నీరులా కొత్త ఇసుక విధానం

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ): ఇప్పటికే ఇసుక క్వారీల కాంట్రాక్టర్లను తొలగించి వాటి నిర్వహణ బాధ్యతలన్నీ బడా ఏజెన్సీలకు అప్పగించేందుకు టెండర్లు పిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం, తాజాగా సరఫరా బాధ్యతలను కూడా బడా ఏజెన్సీలకే అప్పగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు మైనింగ్ వర్గాల ద్వారా తెలిసింది. ఇసుక డోర్ డెలివరీ బాధ్యతలను పూర్తిగా ఒకట్రెండు బడా ఏజెన్సీలకే ధారాదత్తం చేసేందుకు కావాల్సిన › 12వ పేజీలో

## తెలంగాణను అడ్డుకున్నది కాంగ్రెస్ రెడ్లే



- నేడు కులగణన ఆపేందుకూ యత్నించారు
- నాకు పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి రాకుండా ఉత్తమ్, జగ్గారెడ్డి అడ్డుకున్నరు
- యాదవులకు రాజ్యసభ ఒక్కటే కాదు, ఇంకా చాలా ఇయ్యాలె.. చాలా చెయ్యాలె
- కార్యకర్తల భేటీలో అంజన్‌కుమార్ ధ్వజం

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ): రాహుల్‌గాంధీ చెప్పారు కాబట్టే కులగణన జరిగిందని, లేకుంటే రెడ్డి వర్గీయులు సర్వే ఎప్పుడు కాని స్తుండే అని మాజీ ఎంపీ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాలికి పెడితే మెడకు, మెడకు పెడితే కాలికి పెట్టి తెలంగాణను ఇయ్యనీయకుండా కన్నమ్మ బాధలు పెట్టారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. వారే కులగణన సర్వే జరగకుండా అడ్డంపడ్డారని మండిపడ్డారు. సోనియాగాంధీ గట్టిగా పట్టుబట్టినందున తెలంగాణ వచ్చిందని, రాహుల్‌గాంధీ గట్టి నిర్ణయం తీసుకున్నందున కులగణన జరిగిందని చెప్పారు. సోమవారం ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన అంజన్‌కుమార్‌యాదవ్.. కాంగ్రెస్ పార్టీలోని రెడ్డి సామాజిక వర్గం నేతలపై › 11వ పేజీలో

## నీటి వాటాలు మీరే తేల్చుకోండి

కృష్ణా జలాలపై చేతులెత్తేసిన బోర్డు

- సాగర్, శ్రీశైలంలో 78 టీఎంసీల నీటి నిల్వలు
- 149 టీఎంసీలకు ఏపీ, తెలంగాణ డిమాండ్
- ఇప్పటికే 639 టీఎంసీలు వాడుకున్న ఏపీ
- మరో 33 టీఎంసీలు తనకే కావాలని పట్టు
- 116 టీఎంసీలు ఇవ్వాలని తెలంగాణ ఇండెంట్
- ఇరు రాష్ట్రాల సీఈలతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు
- 26న మరోసారి భేటీ కావాలని బోర్డు నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ): నాగార్జునసాగర్, శ్రీశైలం రిజర్వాయర్లలో నీటి వాటాలను మీరే తేల్చుకోండంటూ కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) చేతులెత్తేసింది. ఇరు రాష్ట్రాల సీఈలతో కమిటీ వేసి చేతులు దులుపుకొన్నది. మరోసారి భేటీ కావాలని నిర్ణయించింది. రెండు ఉమ్మడి రిజర్వాయర్లలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి నిల్వలు కేవలం 78 టీఎంసీలు కాగా, ఇరు రాష్ట్రాలు కలిపి దాదాపు 149 టీఎంసీలు కావాలని ఇండెంట్ పెట్టాయి. ఈ నేపథ్యంలో › 12వ పేజీలో